విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 117 | బుధవారం 26. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## సీఎం విజయ్ వరాల జల్లు

ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు

ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత బస్సు సౌకర్యం



ఢిల్లీ (తెలంగాణ వాణి) తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం మిగతా 2లో..

# మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు పిలవాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష
- పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలి
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలి
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలి
- టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలి
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలి
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)

లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి పాలనా వ్యవహారాలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఇవాళ మధ్యాహ్నం ఆయన ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మూసీ పునరుజ్జీవనం' ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో ఉన్నత స్థాయి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మూసీ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులకు సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ సుందరీకరణ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ విషయంలో బాధితులు, భూములు ఇచ్చే వారికి సరైన పరిహారం, లబ్ధి చేకూరేలా 'ల్యాండ్ పూలింగ్' విధానంపై స్పష్టమైన విధివిధానాలు (గ్రాశీశ్రీఅఎఎ) రూపొందించాలని సూచించారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు పబ్లిసిటీ చేయాలన్నారు. ఇక ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు ఫోకస్ పెట్టాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఫుల్ ట్యాంక్ లెవెల్ బఫర్ జోన్‌లోని భూములపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ త్వరలోనే అధికారికంగా స్పష్టత ఇవ్వాలని కోరారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు రెండో విడత (ఫేజ్-2) పనులకు సంబంధించి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ జారీ వినియోగంపై అధికారులు ప్రతి వారం క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని, పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, సీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీకి అందిన నివేదిక

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.



## హైదరాబాద్‌లో 12 మంది నకిలీ వైద్యుల అరెస్ట్

హైదరాబాద్: నకిలీ ధ్రువపత్రాలతో వైద్యులుగా చలామణి అవుతోన్న 12 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 12 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని పెద్ద ఎత్తున సెలైన్ బాటిళ్లు, బీపీ పరికరాలు, సర్జికల్ కత్తెరలు మందులను స్వాధీనం చేసుకున్నారు.

## భాజపా దీక్షలో రామచందర్‌రావుకు అస్వస్థత



హైదరాబాద్: నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు. ఇవాళ మధ్యాహ్నం 3గంటలకు ఆయన దీక్ష విరమించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. 'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

## ఆ ఇద్దరితో పార్టీకి.. ప్రభుత్వానికి చెడ్డపేరు

- టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి
- మంత్రి కొండా సురేఖ, మంత్రి పదవి నుంచి, చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ పదవి నుంచి తప్పించాలని అధిష్టానానికి నివేదిక
- పార్టీ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తది..
- కాంగ్రెస్ పార్టీ గౌరవం దెబ్బతీసే పనులు ఎవరూ చేయవద్దు
- రాబోయే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడొద్దు
- తన నివేదికలో ఏ విషయాలు ఉన్నాయో ముందే చెబితే, అధిష్టానం నుంచి తనకు కూడా నోటీసులు వస్తాయి
- ఎంతటి వారైనా పార్టీ అంతర్గత వ్యవహారాలను బయటపెట్టవద్దు



## భారత వ్యతిరేకి మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?

- కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- "కేంద్రం అనుమతి రాకుండానే రేవంత్‌రెడ్డి ఆదరాబాదరాగా అమెరికా పర్యటన చేపట్టారు.
- అర్హతలేని వ్యక్తులను సీఎం తన పర్యటనలో కలవాలని నిర్ణయించుకున్నారు.
- సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.
- యూఎస్ పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు.
- విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించడం సరికాదు.
- 2005లో గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అమెరికా పర్యటనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది.



## పసుపు రైతుల సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లిన రైతులు

- పసుపు ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి
- రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్:(తెలంగాణ వాణి)

సేంద్రీయ పద్ధతుల్లో పసుపు సాగు చేస్తున్న రైతులు, పసుపు సాగు విధానాలు, లభిస్తున్న దిగుబడులు, మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో మంగళవారం పసుపు రైతులతో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా హాజరయ్యారు. పసుపు ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి, రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని రైతులు గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు. బోర్డు కార్యకలాపాలు, పసుపు రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను బోర్డు కార్యదర్శి భవానీ శ్రీ గవర్నర్‌కు వివరించారు. పసుపు రైతుల సమక్షంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా 'సునహరీ మట్టి అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆదర్శ రైతులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన, మేలైన పసుపు వంగడాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.




## చుక్క చమురును కూడా సరఫరా కానివ్వం

ఇరాన్ మరోమారు ఘాటు హెచ్చరికలు



ఢిల్లీ (తెలంగాణ వాణి) అమెరికా తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక యుద్ధం కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి మిగతా 2లో..

# తెలంగాణ వాణి కథనాలపై ఇంటెలిజెన్స్ ఆరా..!

- వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం
- గంజాయి.. అల్ఫాజోలం దందాపై నిఘా గురి!

ఉమ్మడి నిజామాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):

తెలంగాణ వాణి దినపత్రికలో అక్రమ గంజాయి రవాణా, వినియోగం, నిషేధిత అల్పజోలం డ్రగ్స్ స్మగ్లింగ్, కృత్రిమ కల్లు తయారీపై వరుసగా ప్రచురితమైన కథనాల నేపథ్యంలో యంత్రాంగం స్పందించినట్లు సమాచారం. అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారితో కొందరు అధికారులకు ఉన్న సంబంధాలు, అవినీతి ఆరోపణలపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు, ఎక్సైజ్ శాఖల ఉన్నతాధికారులు సమన్వయంతో గంజాయి, అల్పజోలం తదితర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై చర్యలు ముమ్మరం చేశారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పోలీసులు వాహన తనిఖీలు, ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహిస్తూ అక్రమ సరుకులను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు.

అయితే ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులు తమ విధులను విస్మరించి అక్రమార్కులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఎక్సైజ్ శాఖకు చెందిన కొందరు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన ఘటనలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల వ్యవహారాలపై నిఘా సంస్థలు దృష్టి సారించినట్లు సమాచారం.

మరోవైపు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ప్లాస్టిక్ ప్యాకెట్లలో కృత్రిమ కల్లు విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కృత్రిమ కల్లు తయారీ వెనుక ఉన్న మూలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారుల వద్ద పనిచేస్తున్న డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యుల ఆర్థిక లావాదేవీలపైనా నిఘా అధికారులు ఆరా తీస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎవరెవరి వ్యవహారాలు వెలుగులోకి వస్తాయో వేచి చూడాల్సి ఉంది.

## అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు

- ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- ప్రాంతం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు
- తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



## ఎంఆర్‌పీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా బిక్షపతి



**భువనగిరి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
యాదాద్రి భువనగిరి జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) జిల్లా గౌరవాధ్యక్షుడిగా సైదాపురం గ్రామానికి చెందిన పులేపాక బిక్షపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లాపురం గ్రామానికి చెందిన చల్లూరు యాదగిరి నియమితులయ్యారు. ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందీ పాపయ్య మాదిగ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేసి, నల్లగొండలో జరిగిన సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బట్టు దాస్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ, రాష్ట్ర నాయకులు గంటా సుదర్శన్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల బిక్షపతి మాదిగ ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నిమ్మపల్లిలో వరుస దొంగతనాలు

### ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు చోరీ

**కోనరావుపేట, ఆగస్టు 25 (తెలంగాణ వాణి)**
: కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదును అపహరించారు. కుంచం రాజు ఇంట్లో బంగారు ఆభరణాలు, రూ.10 వేల నగదు, తోకల లత ఇంట్లో వెండి పట్టీలు, బంగారు కమ్మలు, సూర మహేందర్ ఇంట్లో వెండి మొలతాడు, బంగారు ముక్కుపుడకలు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. ఫిర్యాదుల మేరకు ఎస్ఐ రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను త్వరలో గుర్తించి పట్టుకుంటామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు.



## వేములవాడలో ఆక్రమణ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన

### పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేద్దాం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు




**వేములవాడ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
ఈకో ఫాన్ సొసైటీ, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ఆక్రమణ కలుపు మొక్కలతో స్థానిక పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యానికి ముప్పు ఏర్పడుతోందని అన్నారు. వాటి నిర్మూలనకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ పట్టణంలో ఆక్రమణ కలుపు మొక్కలను గుర్తించి తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, కలుపు మొక్కల నిర్మూలనకు సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టుసాయి సంపత్, రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్, మున్సిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## మూలరాంపూర్‌లో ఎరువుల దుకాణం లైసెన్స్ సస్పెన్షన్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వర్ ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ చేశారు. యూరియా బుకింగ్ యాప్‌లో నమోదైన వివరాలు, ఈ–పాస్‌లో జరిగిన విక్రయాల్లో వ్యత్యాసాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల విక్రయాలు జరిపినట్లు నిర్ధారణ కావడంతో కోరుట్ల ఏడీఏ డి. రమేష్ ఆదేశాల మేరకు ఆ దుకాణం ఎరువుల లైసెన్స్‌ను ఆగస్టు 24 నుంచి సస్పెండ్ చేశారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ హెచ్చరించారు.



## రైతు వేదికలో ఘనంగా వన మహోత్సవం

### మొక్కలు నాటిన ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్



టేకులపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):
టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్ వద్ద రైతు వేదిక ప్రాంగణంలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని రైతులు, గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ పూల్ బంతి, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, సహాయ వ్యవసాయ అధికారి భాగ్యశ్రీ, ఆత్మ డైరెక్టర్ గంగారపు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**పీహెచ్‌సీ, అంగన్‌వాడీ భవనాలు ప్రారంభించిన మంత్రి**

**ధర్మారం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
ధర్మారం మండల కేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. అనంతరం ధర్మారం మార్కెట్‌యార్డులో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాగేటి రాజేశ్వరి, డీఎస్ఓ శ్రీనాథ్, ఆర్డీఓ గంగయ్య, తహసిల్దార్ డి శ్రీనివాస్, ఎంపీడీవో వి సుమలత, పి హెచ్ సి డాక్టర్లు ఎన్ అనుదీప్, సుస్మిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ధర్మారం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మారం అంబేద్కర్ చౌరస్తాలో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మేరుగు చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని, భూమిలేని పేదలకు భూమి, కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి, కనీస వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహాసభల్లో రైతు, కూలీ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దోనూరి రాజమౌళి, జిల్లా కోశాధికారి ఐ రాజేశం, నాయకులు ఈ నరేష్, గుండు రాజయ్య, కె నర్సయ్య, డి చారి, కె కోటయ్య, డి రవి తదితరులు పాల్గొన్నారు.



# నీట్--పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**ఖమ్మం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు సీఎస్ తెలిపారు. కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, జనరేటర్ బ్యాకప్ తదితర సదుపాయాలు కల్పించాలని, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా పరీక్ష భద్రత, గోప్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేసి 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయాలని కలెక్టర్లకు సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానిక కళలు, ఆహారం, సంస్కృతి, హస్తకళలను ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు పెంచాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు,పోలీస్, నీట్ పిజీ పరీక్ష సంబంధిత అధికారులు,జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ఎన్నిక

- **గౌరవ అధ్యక్షులుగా నాగేష్, శ్రీనివాస్, సాయిబాబా ఎంపిక**
- **సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: అధ్యక్షుడు కొదుమూరి సురేష్‌బాబు**

**కొత్తగూడెం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభకు పూర్తిస్థాయి నూతన కమిటీని మంగళవారం జరిగిన పట్టణ మహాసభ సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దారా నాగేష్, పల్లపోతు శ్రీనివాస్ (వాసు), పల్లపోతు సాయిబాబాలను ఎంపిక చేశారు. గౌరవ సలహాదారులుగా కంభంపాటి రమేష్, కార్పొరేటర్ కంభంపాటి దుర్గప్రసాద్, కొదుమూరి శ్రీనివాస్‌లను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా రేపాక ధనుంజయ రాజమనోహర్, కోశాధికారిగా కూర ప్రసాద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చెల్లా శేఖర్, కొదుమూరి సత్యనారాయణ, అత్తులూరి అరుణ్‌కుమార్, తోట సంతోష్‌లను, సహాయ కార్యదర్శులుగా ఉప్పల శ్రీనివాస్, వల్లాల రమణ, దారా శ్రీనివాస్, శీమకుర్తి నాగరాజ్ తరుణ్‌లను ఎంపిక చేశారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కొయ్యడ నాగేష్, దారా శ్రీనివాస్ (లేపాక్షి) నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వంగవీటి శ్రీకాంత్, నరేంద్రుల రుషికుమార్, దారా కిరణ్, గరిణి చిన్న, రావికంటి మనోహర్, వందనపు రవికిషోర్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఆర్యవైశ్య మహాసభను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని తెలిపారు.



# స్టేషన్ బేతంపూడిలో ఘనంగా వన మహోత్సవం

**సుజాతనగర్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
సుజాతనగర్ మండలం స్టేషన్ బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ వాంకులోత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీడీ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలు పచ్చదనంతో కళకళలాడుతాయని అన్నారు.ఎంపీడీవో భారతి మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామపంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీఓ గాంధీ, పంచాయతీ కార్యదర్శి బి.వసంత, ఉపసర్పంచ్ సక్రం, వార్డు సభ్యులు, టీఏ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**స్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు కోచింగ్**

**కొత్తగూడెం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నిరుద్యోగ యువతకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రైట్ ఛాయిస్ అకాడమీ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉచిత శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 31లోపు 8985096699 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.





## మిలాద్ ఉన్ నబీని శాంతియుతంగా జరుపుకోవాలి

### డీఎస్పీ ఏ. శ్రీనివాసులు

**వేములవాడ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని డీఎస్పీ ఏ. శ్రీనివాసులు సూచించారు. పండుగ సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసుల ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు మత పెద్దలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్, ఎస్ఐ రాహుల్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాగొడ్డు తండా పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం



**టేకులపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండలం వాగొడ్డు తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు, తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మొక్కల ప్రాధాన్యతను తెలుసుకుని వాటిని సంరక్షించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రాణి, భానుప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం కీలకం



**చర్ల, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
చర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వన మహోత్సవం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవనానికి మొక్కలు ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతులు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం



**కొత్తగూడెం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేర్వేరుగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకటరమణ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు సమర్పించిన డిమాండ్లపై జీఎం సంబంధిత అధికారులతో చర్చించారు. ఏరియా పరిధిలో పరిష్కరించగల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ స్ట్రక్చర్ కమిటీ ప్రతినిధులతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.5వేల కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి

రూ.5వేల కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి –సామర్థ్య వృద్ధి కార్యక్రమాల పై ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో జరిగే అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక రవాణాకు బుకింగ్ తో సంబంధం లేకుండా వెసులుబాటు కల్పించేలా కలెక్టర్ తో మాట్లాడుతానని సర్పంచులకు హామీ ఇచ్చారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### డిమాండ్ల సాధన కోసం చలో కలెక్టరేట్




**ఎర్రుపాలెం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రుపాలెం మండలానికి చెందిన కార్మికులు చలో కలెక్టరేట్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పాలకులు మారుతున్నా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులు, ఇతర కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్ష, కార్యదర్శులు గంతల నాగేశ్వరరావు, కలపాల రవీంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మనదే



**చౌటుప్పల్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం--2026లో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు జయభూమి వెంచర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్య నివారణకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ,వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ,కౌన్సిలర్లు కోసనం.రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, పాక చిరంజీవి, పిల్లల మర్రి మధుసూదన్, కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు,నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉడుగు రమేష్ గౌడ్ , మున్సిపల్ అధికారులు, ఐరా పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ బి. మమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు మరియు జయభూమి వెంచర్ కాలనీవాసులు పాల్గొన్నారు

## బీపీ మండల్‌కు భారతరత్న ప్రకటించాలి

### కుందేళ్ల అర్జున్‌యాదవ్, వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే



**వనపర్తి, ఆగస్టు 25 (వనపర్తి బ్యూరో):**
బీసీల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మండల్ కమిషన్ మాజీ చైర్మన్ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్)కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుందేళ్ల అర్జున్‌యాదవ్ డిమాండ్ చేశారు. బీపీ మండల్ 108వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో గైనికాడి రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓబీసీలకు విద్య, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లకు మండల్ కమిషన్ సిఫారసులు మార్గం సుగమం చేశాయని అన్నారు. సామాజిక న్యాయానికి బీపీ మండల్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**నేరడిగొండ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతం సమీపంలో రూ.3.50 కోట్ల వ్యయంతో చేపట్టిన కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. రిసార్ట్స్‌లో పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, అదనపు సౌకర్యాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బోటింగ్ పాయింట్ వద్ద పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పర్యాటకుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా రిసార్ట్ ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీరు పోశారు. ార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఆంజనేయులు, జిల్లా టూరిజం అధికారి రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ, డీఆర్‌డీవో రవీందర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందాలి

- అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు కల్పించాలి
- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి: కలెక్టర్ దివాకర్ టీఎస్




**ఖమ్మం, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో ఆసుపత్రుల మౌలిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి, అత్యవసర సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిధులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లాలోని 24 పీహెచ్‌సీల్లో సుమారు రూ.5.20 కోట్లతో సివిల్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు వైద్య పరికరాల కొనుగోలుకు రూ.30 లక్షల చొప్పున, కల్లూరు సీహెచ్‌సీకి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. పరికరాల కొనుగోలులో నాణ్యతతో పాటు వారంటీ, నిర్వహణ, సర్వీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు విధులకు సకాలంలో హాజరై, ప్రత్యామ్నాయ వైద్యుడు వచ్చే వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనవసర డిప్యూటేషన్లను నివారించాలని సూచించారు. అన్ని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. ఆసుపత్రుల్లో సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత స్పందించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని 24 పీహెచ్‌సీల్లో రూ.520.18 లక్షలతో సివిల్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. 197 సబ్‌సెంటర్లలో మౌలిక వసతుల కల్పనకు రూ.2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుమాధవ్, ఈఈ ఉమామహేశ్వరరావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్, స్థానిక సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ సేవలు చిరస్మరణీయం -మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ భాస్కర్



**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,(ఆగస్టు 25 ):**
సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బి.పి. మండల్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ భాస్కర్ అన్నారు. బి.పి. మండల్ 109వ జయంతి సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల్ కమిషన్ ద్వారా వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు బి.పి. మండల్ చేసిన కృషి చారిత్రాత్మకమన్నారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని బి.పి. మండల్‌కు ఘన నివాళులర్పించారు.

## సురవరం ప్రతాప్‌రెడ్డికి ఘన నివాళులు



**వనపర్తి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
వనపర్తి తొలి ఎమ్మెల్యే, తెలంగాణ వైతాళికుడు, సాహితీవేత్త సురవరం ప్రతాప్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వనపర్తి సురవరం ప్రతాప్‌రెడ్డి పార్క్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో టేస్టీరా సేవలు ప్రారంభం




**నిజామాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
స్విగ్గి, జొమాటో తరహాలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టేస్టీరా ఆన్‌లైన్ సేవలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఐటీ హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన సేవలతో పోటీ ప్రపంచంలో టేస్టీరా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంస్థ సీఈఓ మగ్గిడి శ్యామ్ మాట్లాడుతూ రెండేళ్ల కృషి అనంతరం జిల్లాలో సేవలను ప్రారంభించామని, భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలు టేస్టీరా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ హబ్ డిప్యూటీ జోనల్ మేనేజర్ బహుగుణ తెలంగాణ రాష్ట్ర ఐపిసి అధ్యక్షులు ఫాస్టర్ ఎం. అహరోను, మేనేజర్ అమన్,మగ్గిడి విజయ్, మగ్గిడి సవిత, అనిత బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించాలి

### విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలి: ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం నేరడిగొండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన కేసుల వివరాలు, దర్యాప్తు రికార్డులను పరిశీలించారు. ప్రతి పోలీస్ అధికారి తమకు కేటాయించిన గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. గంజాయి, గుడుంబా, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలని ఆదేశించారు. సిబ్బంది నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ క్రమశిక్షణ, సమయపాలన, జవాబుదారీతనం పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ రూరల్ సిఐ సిహెచ్ రమేష్, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మొక్కలతోనే స్వచ్ఛమైన వాతావరణం: కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వనమహోత్సవంలో భాగంగా నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామ సమీపంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతో భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ బుస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ఎస్పీ జానకి షర్మిల




**నిర్మల్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆడెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని ఆమె పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్తో పాటు ఫారెస్ట్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు



**ఆదిలాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పుస్తక పఠనంతో యువతలో మంచి ఆలోచనలు పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.గ్రంథాలయాలు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. అనంతరం చెత్త సేకరణ ట్రాక్టర్‌ను ప్రారంభించి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డీఎల్‌పీఓ ఫణిందర్, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి




**డిండి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు కాంపల్లి ప్రవీణ్, ఎలిమినేటి నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిండి సీపీఐ ప్రజాభవన్‌లో మహాసభల వాల్ పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు.యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలపై యువతను చైతన్యపరిచి భవిష్యత్తులో పోరాటాలు చేపడతామని తెలిపారు. మహాసభలకు యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) డిండి మండల ఉపాధ్యక్షులు నూనె భూపాల్, రాజు,అరున్, నవాజ్,సురేష్,స్టివెన్ పాల్గొన్నారు.

## గిరిజన సర్పంచుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొర్ర రాంసింగ్ నాయక్




**దేవరకొండ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ నియమితులయ్యారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సంఘం రాష్ట్ర ఆవిర్భావ సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ ఆయనను నియమించారు. ఈ సందర్భంగా రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గిరిజన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సర్పంచుల గౌరవ వేతనాన్ని రూ.30 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. బంజారా సామాజిక వర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వావిలాల పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన వొడితల ప్రణవ్..



**జమ్మికుంట, ఆగస్టు 25,(తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల పిహెచ్సి నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పేదలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళు_న్నామని,పేదలకు అందించే వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీనిపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ అర్జున్,మండల అధ్యక్షుడు పరశురామారావు,పొనగం మల్లయ్య,సారంగపాణి,సజ్జు జమ్మికుంట,వావిలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి..అండగా ఉంటాను

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 25, (తెలంగాణ వాణి):**
పటాన్ చెరు జెపి కాలనీ డివిజన్ పరిధి లోని బండల గూడ రైల్వే భూముల అంశంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానిక ప్రజా ప్రతినిధిగా అండగా ఉంటానని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నిర్వాసితులకు భరోసా అందించారు. సోమవారం సాయంత్రం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ నేతృత్వంలోని నిర్వాసితుల బృందం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి న్యాయం చేయాలంటూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి బండల గూడలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న నిరుపేద ప్రజల నివాసాలను రైల్వే భూముల పేరుతో సంబంధిత అధికారులు ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయడం తగదని అన్నారు. ఈ అంశం పై సంబంధిత రైల్వే అధికారులతో చర్చించడం తో పాటు, అవసరమైన పక్షంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి



**హుజురాబాద్: ఆగస్ట్ 25 (తెలంగాణ వాణి):**
హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. మంగళవారం సైదాపూర్ మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో మంత్రిని మున్సిపల్ పాలకవర్గంతో కలిసి ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన గురించి మంత్రికి వివరించి వినతి పత్రం అందజేశారు. ప్రజాప్రతినిధుల విజ్ఞప్తిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు



**పటాన్‌చెరు, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
కష్టపడి చదివి పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. యూపీఎస్సీ నిర్వహించిన సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ పరీక్షలో అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎంపికై దేశవ్యాప్తంగా 58వ ర్యాంక్, ఎస్టీ కేటగిరీలో ప్రథమ ర్యాంక్ సాధించిన కల్హేర్ మండలం పోమ్యా నాయక్ తండాకు చెందిన ధారావత్ భాస్కర్‌ను నీలం మధు ఘనంగా సన్మానించారు. గతంలో కోచింగ్ కోసం ఆర్థిక సహాయం, ప్రోత్సాహం అందించిన నీలం మధుకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. భాస్కర్ గ్రామీణ యువతకు ఆదర్శమని నీలం మధు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకుని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.



## 11వ, వార్డులో సపాయి అప్నా, బీమారి బాగావో కార్యక్రమం

### పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం.

### కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్.

**హుస్నాబాద్, ఆగస్ట్ 25(తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 11వ, వార్డులో కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ ఆధ్వర్యంలో సిపిఎస్ పాఠశాలలో సపాయి అప్నా, భీమారి బాగావో కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులు దూరం అవుతాయని అన్నారు. పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం తో పాటు, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలనిసూచించారు.పాత టైర్లు,కుండలు, రంజాన్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం ద్వారా డయేరియా, డెంగ్యూ, మలేరియా,





టైఫాయిడ్ వంటి వ్యాధులనునివారించవచ్చని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకుఅందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,పాఠశాల అధ్యాపకులు,మున్సిపల్ ఎస్ఐ బాల ఎల్లం, జవాన్ ప్రభాకర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసంపేటలో ఘనంగా వనమహోత్సవం

**పెద్దపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
అంతర్గాం మండలం ఇసంపేట గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దారవేణి సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జుహీబ్ మేట్, బోయిన హరీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.నంగా సన్మానించారు. గతంలో కోచింగ్ కోసం ఆర్థిక సహాయం, ప్రోత్సాహం అందించిన నీలం మధుకు భాస్కర్



కృతజ్ఞతలు తెలిపారు. భాస్కర్ గ్రామీణ యువతకు ఆదర్శమని నీలం మధు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకుని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు



**తిమ్మాపూర్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి వనమహోత్సవాన్ని ప్రారంభించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని ప్రజలకు సూచించారు. అనంతరం మొగిలిపాలెంలో రూ.4.60 కోట్లతో ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఉపకేంద్రంతో మొగిలిపాలెం, పరిసర గ్రామాల్లో దీర్ఘకాలిక లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం లభించి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## దమ్ముంటే రాజీనామా చేసి గెలువు

**వనపర్తి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేసి తిరిగి గెలవాలని మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, రాళ్ల కృష్ణయ్య సవాల్ చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు చేశారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమాలకు నీటిపారుదల శాఖ మంత్రి గైర్హాజరు కావడంపై వారు ప్రశ్నలు లేవనెత్తారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సాగునీటి రంగానికి చేసిన కృషిని వారు కొనియాడారు. ఖిల్లా ఘనపూర్ మండలంలోని ఎగువ ప్రాంత గిరిజన తండాలకు సాగునీరు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కేసీఆర్, నిరంజన్‌రెడ్డి హయాంలోనే సాధించారని అన్నారు. ఎమ్మెల్యే రూ.2 వేల కోట్ల అభివృద్ధి చేశామని చెబుతున్నారని,





దమ్ముంటే రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలని సవాల్ చేశారు. నియోజకవర్గంలోని పెండింగ్ కాలువ పనులు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరంజన్‌రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే పాలనపై తమ వద్ద ఉన్న అంశాలను ప్రజల ముందుంచుతామని హెచ్చరించారు.

## కృష్ణాష్టమి కోసం ముస్తాబవుతున్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం

**పటాన్ చెరు, ఆగస్టు 25, (తెలంగాణ వాణి):**
రానున్న శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ధర్మకర్త పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జెపి కాలనీ లోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరుగుతుంది. ఆలయానికి కొత్త గా రంగులు వేస్తూ చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పూర్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా మెట్టు





కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ యేడు కూడా శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నామని చెప్పారు. అందు కొరకు ఆలయ ప్రకారాలకు రంగులతో పాటు విద్యుత్ దీపాలతో ఆలయాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, లోటు పాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు, కార్య కర్తలు కూడా పాల్గొన్నారు.

## ఆర్బీఐ కేంద్ర బోర్డులో సయ్యద్ అక్బరుద్దీన్‌కు చోటు

**పటాన్‌చెరు, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారత మాజీ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కేంద్ర బోర్డులో పార్ట్‌టైమ్, అనధికారిక డైరెక్టర్‌గా నియమించారు. నాలుగేళ్ల కాలపరిమితితో ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అక్బరుద్దీన్‌తో పాటు యానీ జార్జ్ మాథ్యూ, జనమేజయ కుమార్ సిన్హాలను కూడా ఆర్బీఐ కేంద్ర



బోర్డులో పార్ట్‌టైమ్ అనధికారిక డైరెక్టర్లుగా నియమించారు. అక్బరుద్దీన్ నియామకంపై గీతం యాజమాన్యం, కౌటిల్యా స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.1985 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన అక్బరుద్దీన్ 2016 నుంచి 2020 వరకు ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా, అంతకుముందు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధిగా పనిచేశారు.



## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

**దేవరకొండ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో నైపుణ్యం సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్బీఐ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిషన్ నాయక్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. గ్రామీణ మహిళలకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాషా చౌహన్, జి. నిహారిక, ఎన్. శాంతి, కె. కవిత తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి నాగరాజుకు ఘన సన్మానం



**హుస్నాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ఆర్‌సి):**
తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కరీంనగర్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు నియమితులైన సందర్భంగా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనను నియమించిన పార్టీ అధ్యక్షురాలు కవితకు, న్యాయవాదులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, బాకం సంపత్, ఒగ్గోజు సదానందం, జుమ్లాల్ నాయక్, చిత్తారీ హన్మయ్య, జె. కిరణ్, డీ.ప్రవీణ్,ఎస్. అశోక్, సంపత్, సూర్య భాస్కర్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుమార్, రఘువీర్, పరుశురాం, రాజ్యలక్ష్మి, ప్రియ పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎన్టీపీసీ వైద్య శిబిరం



**పెద్దపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
రామగుండం 29వ డివిజన్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని, రవి విజ్ఞప్తి మేరకు ఎన్టీపీసీ వైద్య నిపుణుల బృందం గ్రామానికి చేరుకుని ప్రజలకు వైద్య సేవలు అందించింది. ఐ, ఈఎన్‌టీ వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ప్రత్యేక వైద్య నిపుణులతో శిబిరం నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ యాజమాన్యానికి కార్పొరేటర్ రజిని, రవి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు యూనివర్సల్ స్కూల్ విద్యార్థి



**పెద్దపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 22న నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో యూనివర్సల్ స్కూల్ విద్యార్థి గుండా అనురాగ్ ప్రతిభ కనబరిచాడు. యూ-18 లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో అనురాగ్ పాల్గొననున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ అభినందించారు.

## విద్యార్థుల ద్వారానే రోడ్డు భద్రతపై చైతన్యం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించే వినూత్న కార్యక్రమాన్ని సైదాపూర్ మండలం సర్వాయిపేటలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ పత్రాలు రాయించడంతో పాటు తల్లిదండ్రుల నుంచి అండర్‌టేకింగ్ పత్రాలు సేకరించారు. కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన రవాణా, విద్యాశాఖ అధికారులను మంత్రి సన్మానించారు.

## ఆడబిడ్డ పుట్టిన కుటుంబాలకు రూ.2,016 బహుమతి



**తిమ్మాపూర్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆడబిడ్డల జననాన్ని ప్రోత్సహించేందుకు పర్లపల్లి గ్రామంలో కొనసాగిస్తున్న ఆడబిడ్డ బహుమతి కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని గ్రామ సర్పంచ్ సూరం స్వప్న మహేందర్‌రెడ్డి తెలిపారు. కీర్తిశేషులు సూరం సంజీవరెడ్డి, సులోచనల పేరుతో 2016లో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు ఆరుగురు ఆడబిడ్డలకు రూ.2,016 చొప్పున బహుమతి అందించినట్లు తెలిపారు. తాము పదవిలో ఉన్నంతకాలం గ్రామంలో ఆడబిడ్డ జన్మించిన ప్రతి కుటుంబానికి రూ.2,016 బహుమతిగా అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శక్తి పాలసీని వెనక్కి తీసుకొని జీవో 97ను రద్దు చేయాలి



**నారాయణఖేడ్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):** శక్తి పాలసీని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని, జీవో నంబర్ 97ను రద్దు చేయాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ మేరకు యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏవో అనితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్యావకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. డిప్లొమా కోర్సులను మరింత అభివృద్ధి చేయాల్సింది పోయి ఐటీఐ స్థాయికి తగ్గించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకొని డిప్లొమా విద్యను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు సాయి, దిలీప్, రాజు, సాయికిరణ్, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్క నాటుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుదాం



**పెద్దపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వనమహోత్సవం నిర్వహించారు. సర్పంచ్ అంగోతు రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్లేటి ఉషారాణి, తహసీల్దార్ ప్రసాద్ రాజు, ఎంపీడీవో జి. తిరుమలతి, ఎంపీవో బి. వెంకుమాధవ్, ఎంపీవో టి. రమేష్, వైద్యాధికారి డాక్టర్ యు. ఉదయ్ కిరణ్తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల బాధితులకు అండగా గులాబీ దళం

### ఆగస్టు 29న అమీన్‌పూర్‌లో భారీ నిరసన సభ

**పటాన్‌చెరు, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
22ఏ నిషేధిత జాబితాలో చేరిన భూములు, ప్లాట్లు, ఫ్లాట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న అమీన్‌పూర్‌లో భారీ నిరసన సభ నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. 22ఏ జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హత ఉన్న భూములను నిషేధిత



జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సుమారు 15 వేల మందితో నిర్వహించనున్న నిరసన సభకు బాధితులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఏం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వీ రాజ్, మాజీ ఎం పీ పీ దేవానంద్, కోలన్ బాల్ రెడ్డి, సపాన్ దేవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు అండగా ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల రూరల్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని మెడికల్ కౌన్సిల్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు నిర్వహించిన ధర్నాకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మద్దతు తెలిపారు. వారితో కలిసి ధర్నాలో పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కరోనా కష్టకాలంలో





ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన ఆశా వర్కర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్ల హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని సంజయ్ హామీ ఇచ్చారు.

## సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**సారంగాపూర్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రజల ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరించి చట్టపరంగా సత్వర పరిష్కారం చూపాలని సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెంచి రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా ఉంచడంతో పాటు మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీట్ వ్యవస్థను పటిష్టం చేసి డయల్-



112 సమాచారంపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. తనిఖీలో డీఎస్పీ శ్రీనివాస్, రూరల్ సీఐ కృష్ణ, ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**పెద్దపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
: పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ, మళ్లింపును అరికట్టేందుకు పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణాకు సహకరించే వాహనదారులు, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాలు, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా పెంచి బియ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని, ప్రధాన సూత్రధారులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సీపీ



స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,సివిల్ సప్లైస్ అధికారులు కె. శ్రీనాథ్ (డీసీఎస్‌వో), సంతోష్ సింగ్ (డీటీ, పెద్దపల్లి), ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.. నిందితుడి అరెస్ట్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
తిమ్మాపూర్ గ్రామంలోని పద్మావతి కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడిని రామకృష్ణాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 20న ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లిన శోభారాణి దంపతులు 24న తిరిగి వచ్చేసరికి ప్రధాన తలుపు, అల్మారా తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లోని వెండి గొలుసు, ముడి వెండి, వెండి నాణేలు, బంగారు పుస్తె గుండు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు 25న తిమ్మాపూర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన సిరికొండ శంకర్ (38)ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ఇంటి తాళం పగులగొట్టి ఆభరణాలు చోరీ చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన వస్తువులను విక్రయించి వచ్చిన నగదును వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో తలుపులు, కిటికీలను పటిష్టంగా లాక్ చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు.






## హసన్‌పర్తిలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ బుకింగ్

**హసన్‌పర్తి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హసన్‌పర్తి మండలంలో వానాకాలం పంటల వివరాల నమోదుకు చేపట్టిన డిజిటల్ క్రాప్ బుకింగ్ కొనసాగుతోంది. వాలంటీర్లు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి అనురాధ నాగారం, ముచ్చెర్ల గ్రామాల్లో ప్రక్రియను పరిశీలించి వాలంటీర్లకు సూచనలు చేశారు. రైతులు సరైన వివరాలు అందించి నమోదులో సహకరించాలని ఆమె కోరారు.

## స్థానిక కళాశాలలకు నిధుల్లేవు కానీ విదేశీ వర్సిటీలా?

'ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెనలేస్తా' అన్నట్లుగా ఉంది సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార శైలి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. తెలంగాణలోని విద్యా సంస్థల్లో కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని సీఎం, విదేశీ విద్యా సంస్థలను ఇక్కడికి రప్పించాలనుకుంటే కేంద్రం అడ్డుకుంటోందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నా సీఎం పట్టించుకోవడలేదని, పైగా ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు.



## కాజీపేట నూతన బస్‌స్టాండ్‌కు భూమి మార్పిడి ప్రక్రియ వేగవంతం చేయాలి

### మంత్రి పొంగులేటిని కోరిన ఎంపీ కడియం కావ్య

**హనుమకొండ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి టౌన్):**
కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే ప్రతిపాదించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల మేరకు భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు. రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను పూర్తి చేసి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బస్‌స్టాండ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని మంత్రి పొంగులేటిని కోరారు.

## ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న వారు పత్రాలు సమర్పించాలి



**ఎల్లారెడ్డి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న తేదీ, సమయానికి అవసరమైన వివరాలు, సంబంధిత పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. నిర్ణీత సమయంలో పత్రాలు సమర్పించని పక్షంలో ఓటరు వివరాల పరిశీలనలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఓటర్లు తమ బీఎల్ఓ/వార్డు అధికారులను సంప్రదించి, పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో పత్రాలను సమర్పించాలని కోరారు

## ఎల్లారెడ్డిలో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సాయ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రఘువీర్ గౌడ్, ముఖ్య కార్యదర్శిగా ఉష గౌడ్, సహాయ కార్యదర్శిగా నారా గౌడ్, ముఖ్య సలహాదారుగా జగన్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ పదవీ కాలం మూడేళ్లు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గౌడ సంఘ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పచ్చదనానికి శ్రీకారం



**తిమ్మాపూర్, ఆగస్టు 25, తెలంగాణ వాణి ప్రతినిధి**
తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం సర్పంచ్ ఎలుక అంజనేయులు మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ



**మందమర్రి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
మందమర్రి ఆర్‌కే గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు సొంత గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ రాయలింగు, తహసీల్దార్ సతీష్ కుమార్, పీడీ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీరామ కలశ యాత్ర



**మందమర్రి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
మందమర్రి, కాసిపేట మండలాల్లో నిర్వహించిన శ్రీరామ కలశ యాత్ర ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. యాత్రలో భాగంగా ఇంటింటికీ కలశాన్ని తీసుకెళ్లి భక్తుల నుంచి బియ్యం, ఇతర సరుకులను సేకరించారు. సేకరించిన బియ్యాన్ని శ్రీరామచంద్ర స్వామికి ప్రసాదంగా సమర్పించేందుకు తరలిస్తున్నట్లు నిర్వాహకులు ఆకుదారి లక్ష్మీనారాయణ, పైడిమల్ల అరుణ్, రామటెంకి దుర్గరాజు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ గ్రూప్ సభ్యులు చెల్లిమెటి చంద్రమౌళి, దుస్స రాజన్న, వాసాల కుమార్, పోతారవేణి సదానందం, పు ప్పాల శ్రీనివాస్, పూర్ణచందర్, భూకాల సంతోష్ పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ ధర్నా

**సంగారెడ్డి, ఆగస్టు 25 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్‌రావు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నిరసనల్లో నాయకులు ప్రభుత్వ తీరును నిరసించారు. జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి, అదేలి రావేందర్, దేశ్‌పాండే, మాణిక్యరావు, రాజశేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

### పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని రూ.15కే కొనుగోలు చేసి

### రూ.25కు విక్రయిస్తున్నట్లు నిందితుల వెల్లడి

**జనగామ / బచ్చన్నపేట, ఆగస్టు 25 (తెలంగాణ వాణి )**
పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ ) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సాల్వపూర్ 'ఎక్స్ ' రోడ్ సమీపంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం డి మునావర్ పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు ఒక క్వింటాల్ (100 కిలోల) పిడిఎస్ బియ్యాన్నిలిలి స్వాధీనం చేసుకున్నారు. బియ్యం రెండు ప్లాస్టిక్ సంచుల్లో ఉన్నట్లు వారు తెలిపారు. స్వాధీనం చేసుకున్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, తరలించడం, ఇతర అవసరాలకు విక్రయించడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మహాదేవపూర్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సరిత ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ రేషన్, సంక్షేమ పథకాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వాతి, రేషన్ డీలర్ రవి, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం



**గొల్లపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని గొల్లపల్లి తహసీల్దార్ మహమ్మద్ మజీద్ పిలుపునిచ్చారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, భారత ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించిన మహానుభావుడని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలపై భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి హనుమండ్లు,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్, స్థానిక పాత్రికేయులు చౌటపెల్లి తిరుపతి,5వ వార్డు సభ్యులు సంగేమ్ కళ్యాణ్, సిరికొండ తిరుపతి,బోనగిరి రవి, బోనగిరి రాజు, మద్దూరి నవీన్,సిరికొండ ఎల్లయ్య,తుడుం దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు ఉద్యోగుల సమరభేరి

### -27న నస్పూర్‌లో భారీ ఆందోళనకు సన్నాహాలు



**మంచిర్యాల, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న నస్పూర్ ఐడీఓసీ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేసేందుకు టీజీఈజేఏసీ నాయకులు విస్తృతంగా సన్నాహాలు చేస్తున్నారు. సుమారు 3 వేల మంది ఉద్యోగులు తరలివచ్చేలా కార్యాచరణ చేపట్టారు. టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వైద్య, పోలీస్ శాఖల్లో ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించి మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. పీఆర్సీ అమలు, 6 డీఏల చెల్లింపు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు, ఈహెచ్ఎస్ అమలు, 17 శాతం హెచ్ఆర్ఏ, పెండింగ్ ఆర్థిక ప్రయోజనాల విడుదల వంటి డిమాండ్ల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టీజీఈజేఏసీ జిల్లా నాయకులు వనజారెడ్డి, పొన్న మల్లయ్య, బొడ్డు శ్రావణ్‌కుమార్, నాగుల గోపాల్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పీఆర్టీయూ కీలకం




**పటాన్‌చెరు, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందని సంగారెడ్డి జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు ఆకుల మాణయ్య అన్నారు. మంగళవారం రాత్రి కిష్టారెడ్డిపేటలో నిర్వహించిన పటాన్‌చెరు, రామచంద్రాపూర్, అమీన్‌పూర్, జిన్నారం మండలాల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. పీఆర్సీ, డీఏల విషయంలో ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు, జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ తులసీ రామ్ రాథోడ్, పీ ఆర్ టీ యు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగా మహేందర్ రెడ్డి, పటాన్ చెరు మండల శాఖ అధ్యక్షులు మహారెడ్డి విఠల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రామ చంద్ర పురం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అమీన్ పూర్ సంఘ బాధ్యులు ఆనంద్, రమేష్, జిన్నారం మండల బాధ్యులు అనిల్, పవన్ రాజ్, ఇతర నాయకులు మొగిలి మాల, కోక రజిత, ముకుంద రెడ్డీ, ఆర్ కే రెడ్డి, శ్రీకర్, రామానుజం, జ్యోతి, స్వప్న, శైలజ, విశ్రాంత ఉపాధ్యాయులు కే వి రవీందర్, రాములు, శశంక మౌళి, మధుసూదన్, సత్యనారాయణ, పటేల్ రాజేందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**మెదక్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో డీఎఫ్‌వో, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. జిల్లాలో వన మహోత్సవం కింద 31.95 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 19,43,654 మొక్కలు నాటి 60.83 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం పచ్చదనాన్ని పెంపొందించాలని, నాటిన ప్రతి మొక్కను వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వన మహోత్సవం



**రాయికోడ్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
సంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందించాలి





**నల్లగొండ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
విద్యార్థుల్లో చదవడం, రాయడంతో పాటు తెలుగు, ఇంగ్లిష్‌లో ప్రాథమిక విద్యా సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. నల్లగొండ మండలం కాంచనపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. కొత్త పదాలను చదవడం, రాయడం, అర్థాలను తెలుసుకునేలా సాధన చేయించాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పాఠశాలలోనే ఆల్టరేషన్ చేయించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్.. విద్యార్థుల విద్యా భివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తరచూ పాఠశాలను సందర్శించాలని కోరారు.

## ఖండాంతరాల్లో తెలంగాణ జానపద కళా వైభవం

### మిద్దె పరుశరాములు, వినీత్‌లకు ఘన సన్మానం





**వేములవాడ, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
అమెరికాలోని ఓక్లాండ్‌లో తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథను ప్రదర్శించి స్వగ్రామానికి తిరిగొచ్చిన కళాకారులు మిద్దె పరుశరాములు, వినీత్‌లను వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒగ్గు కళారంగానికి మిద్దె రాములు కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తరతరాలుగా కళను కొనసాగిస్తూ అమెరికా వేదికపై తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పడం అభినందనీయమన్నారు. మిద్దె రాములు వారసత్వాన్ని కొనసాగిస్తున్న యువ కళాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూం మధు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాకారులను అభినందించారు.

## రాయికోడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం



**రాయికోడ్, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
రాయికోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వనమహోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి, దానిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవులు, తులసి, సల్మా, శోభారాణి, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేత్రదానంతో చూపులేని జీవితాల్లో వెలుగులు

**మంచిర్యాల, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
నేత్రదానం ద్వారా చూపులేని వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మత, లింగ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయవచ్చని, ప్రజలు ముందుకు రావాలని కోరారు. అనంతరం నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
వన మహోత్సవంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని దుబ్బ మల్లన్న దేవాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమిషనర్ జి. మల్లికార్జున స్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలతో స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి సురేందర్



**నాగిరెడ్డిపేట, ఆగస్టు 25 (తెలంగాణ వాణి):**
నాగిరెడ్డిపేట మండలం మాధవ్‌మెట్ గ్రామ పరిధిలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సురేందర్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీవో గంగాధర్, ఎంపీవో, ఏపీవో, ఈసీ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి



**టేక్మాల్ / ఆగస్టు 25 ( తెలంగాణ వాణి )**
టేక్మాల్ మండల పరిధిలో నీ తంప్లూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారింది, నిత్యం ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారు. వర్షాలు కురిసే సమయంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తు పనులు ముమ్మరంగా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు,

## ఫామ్ పాండ్ కు భూమి పూజ



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 25:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజున ఫామ్ పాండుకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డిఎల్పిఓ పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ సత్యబోయిన పద్మ నారాయణ, ఎంపీడీవో గంగాధర్, ఏపీవో ఈసీ టిఏ గ్రామ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ జిపి వర్గాలు తదితరులు పాల్గొన్నారు .

# కొలంబో టెస్టుకు వరుణుడి బ్రేక్

- భారత ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం
- ఆట నిలిచేసరికి భారత్ 475/8
- 95 పరుగులతో శతకానికి చేరువలో ధ్రువ్ జురెల్
- రిషభ్ పంత్ మెరుపులు.. 63 పరుగులతో కీలక ఇన్నింగ్స్



**కొలంబో:** భారత్–శ్రీలంక రెండో టెస్టుకు వరుణుడు అడ్డుపడ్డాడు. రెండో రోజు టీ విరామానికి ముందే ఆకాశం మేఘావృతమై కొద్దిసేపటికే వర్షం మొదలైంది. దీంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. అప్పటికి భారత్ ఎనిమిది వికెట్ల నష్టానికి 475 పరుగులతో భారీ స్కోరు సాధించింది. ధ్రువ్ జురెల్ 95 పరుగులతో అజేయంగా నిలిచి శతకానికి చేరువయ్యాడు. ఓవర్‌నైట్ స్కోరు 300/5తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అరంగేట్ర ఆటగాడు సరాన్ష్ జైన్ 6 పరుగులకే వెనుదిరిగాడు. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన రిషభ్ పంత్ తిరిగి క్రీజులోకి వచ్చి తనదైన శైలిలో శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ధ్రువ్ జురెల్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నిర్మించాడు. పంత్ టెస్టుల్లో తన 21వ అర్ధశతకాన్ని నమోదు చేసి 63 పరుగులతో ఔటయ్యాడు. మరోవైపు జురెల్ నిలకడగా ఆడుతూ ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో బౌండరీతో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. టెస్టుల్లో జురెల్‌కు ఇది మూడో అర్ధశతకం. పంత్–జురెల్ జోడీ శతక భాగస్వామ్యంతో భారత్‌ను భారీ స్కోరు దిశగా నడిపించింది. లంచ్ సమయానికి భారత్ ఆరు వికెట్లకు 419 పరుగులు చేసింది. భోజన విరామం అనంతరం తొలి బంతికే పంత్ వెనుదిరిగినా జురెల్ మాత్రం పట్టువదల్లేదు. మానవ్ సుతార్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో బౌండరీ సాధించి 95 పరుగులకు చేరుకున్న జురెల్ తొలి టెస్టు శతకానికి కేవలం ఐదు పరుగుల దూరంలో నిలిచాడు. అదే సమయంలో కొలంబోలో మబ్బులు దట్టంగా కమ్ముకోవడంతో అంపైర్లు టీ విరామాన్ని ముందుగానే ప్రకటించారు. అనంతరం వర్షం మొదలవడంతో ఆటకు అంతరాయం ఏర్పడింది. జురెల్ శతకం పూర్తి చేసిన తర్వాత భారత్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసే అవకాశముండటంతో ఆట పునఃప్రారంభంపై ఆసక్తి నెలకొంది.






# అమ్మాయిలదీ అదే కథ

**అమ్‌స్టెల్వీన్:** హాకీ ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు ప్రస్థానం ముగిసింది. నెదర్లాండ్స్ చేతిలో పురుషుల జట్టు ఓటమి బాధ మరువక ముందే అమ్మాయిల పోరాటమూ రెండో దశలోనే ఆగిపోయింది. పూల్ 'ఈ'లో భాగంగా ఆడిన మూడు మ్యాచుల్లో రెండు డ్రా చేసుకుని ఒకదాంట్లో ఓడిన సలీమ సేన.. ఆదివారం ఆస్ట్రేలియాతో గేమ్‌నూ డ్రాగానే ముగించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి సెమీస్‌కు చేరాలన్న 52 ఏండ్ల నిరీక్షణకు తెరదించాలని యత్నించిన భారత్‌కు మరోసారి నిరాశే ఎదురవగా ఆస్ట్రేలియా సెమీస్‌కు అర్హత సాధించింది. మ్యాచ్‌లో పలుమార్లు పెనాల్టీ కార్నర్‌లు లభించినా వాటిని గోల్స్‌గా మలచడంలో రెండు జట్లూ విఫలమయ్యాయి. ఇదిలాఉండగా ఇప్పటికే సెమీస్ ఆశలు గల్లంతైన వేళ భారత పురుషుల జట్టు అర్జెంటీనాతో కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీ సెమీస్ రేసులో నిలవాలంటే ఇతర సమీకరణాలకు తోడు హర్మన్‌ప్రీత్ సేన ఈ మ్యాచ్‌లో భారీ గోల్స్ తేడాతో విజయం సాధించాల్సి ఉంది.

# పంత్ భారీ సిక్సర్.. ముక్కలైన స్టేడియం పైకప్పు అద్దం!

**కొలంబో:** కొలంబో టెస్టులో రిషభ్ పంత్ తన మార్క్ విధ్వంసం చూపించాడు. మణికట్టు గాయం నొప్పిని భరిస్తూనే కీలక ఇన్నింగ్స్ ఆడిన పంత్ మెరుపు అర్ధ శతకంతో జట్టు భారీ స్కోర్‌లో భాగమయ్యాడు. తన తుఫాన్ ఇన్నింగ్స్‌తో శ్రీలంక బౌలర్లను హడలెత్తించిన ఈ చిచ్చరపిడుగు.. స్టేడియం పైకప్పు అద్దాన్ని సైతం పగలగొట్టాడు. శ్రీలంక పర్యటనలో భాగంగా కొలంబోలో జరుగుతున్న రెండో టెస్టులో భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ చెలరేగాడు. ఎడాపెడా బౌండరీలతో శ్రీలంక బౌలర్లను బెంబేలెత్తించిన పంత్ .. స్టేడియం పైకప్పు అద్దాన్ని ముక్కలు చేశాడు. రెండో రోజు తొలి సెషన్‌లోనే సరాన్ష్ జైన్ ఔటయ్యాక బ్యాటింగ్‌కు వచ్చిన ఈ పంత్.. 90వ ఓవర్లో భారీ సిక్సర్ బాదాడు. లహిరు కుమార సంధించిన బంతిని ఫైన్ లెగ్‌లో పంత్ బాదేయగా.. బంతి నేరుగా వెళ్లి స్టేడియం పైకప్పు మీదపడింది. 95 మీటర్ల ఆ సిక్సర్ ధాటికి అక్కడి సోలార్ రూఫ్ అద్దం పగిలిపోయింది. దాంతో.. లంక ఆటగాళ్లే కాదు కామెంటర్లు, ప్రేక్షకులు షాకయ్యారు. ఇక కామెంటేటర్ రస్సెల్ ఆర్నాల్డ్ అయితే పంత్ ధాటికి స్టేడియంలో ఏసీలు పనిచేయడం లేదు అని జోక్ చేశాడు.





## శతక భాగస్వామ్యం

తొలి సెషన్‌లో లంకబౌలర్లను ఉతికారేసిన పంత్ టెస్టుల్లో 21వ హాఫ్ సెంచరీ సాధించాడు. అంతేకాదు టెస్టుల్లో అత్యధిక పరుగుల చేసిన భారత వికెట్ కీపర్‌గా ఎంఎస్ ధోనీ రికార్డును బ్రేక్ చేశాడు. ధ్రువ్ జురెల్‌తో కలిసి అతడు శతక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఫలితంగా లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 6 వికెట్ల నష్టానికి 419 రన్స్ చేసింది. అయితే.. భోజన విరామానికి 63 పరుగులతో ఉన్న పంత్ తర్వాత మొదటి బంతికే ఔటయ్యాడు.

# జైస్వాల్‌కు ఐసీసీ షాక్!

## లంక పేసర్‌తో వాగ్వాదం.. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత

## అసిత ఫెర్నాండోకూ అదే శిక్ష

### ఇద్దరి ఖాతాలో ఒక్కో డీమెరిట్ పాయింట్

### తలలు దగ్గరకు రావడంతో జైస్వాల్ హెల్మెట్ తాకిన ఘటన

### తప్పు అంగీకరించడంతో విచారణ లేకుండానే శిక్ష ఖరారు

**కొలంబో:** శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో మైదానంలో సహనం కోల్పోయిన భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి షాక్ ఇచ్చింది. శ్రీలంక పేసర్ అసిత ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగిన ఘటనను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ.. ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 25 శాతం చొప్పున జరిమానా విధించింది. అంతేకాకుండా ఇద్దరి క్రమశిక్షణ రికార్డుల్లో ఒక్కో డీమెరిట్ పాయింట్‌ను చేర్చింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ ఔటయ్యాడు. శ్రీలంక ఆటగాళ్లు వికెట్‌ను సంబరంగా జరుపుకుంటుండగా జైస్వాల్ పెవిలియన్ వైపు వెళ్తున్న సమయంలో ఫెర్నాండో ఏవో వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి వేడెక్కింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి పరస్పరం ఎదురెదురుగా వచ్చారు. ఈ క్రమంలో ఫెర్నాండో తన తలను జైస్వాల్ వైపు తీసుకురాగా.. జైస్వాల్ కూడా ముందుకు వంగడంతో అతడి హెల్మెట్ ఫెర్నాండో నుదిటిని తాకింది. పరిస్థితి మరింత ముదరకముందే శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వాతో పాటు ఇతర ఆటగాళ్లు జోక్యం చేసుకుని ఇద్దరినీ విడదీశారు.

## ఇద్దరికీ ఒకే శిక్ష

ఈ ఘటనను ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 ఉల్లంఘనగా మ్యాచ్ అధికారులు పరిగణించారు. అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా ఆటగాడు, అంపైర్, మ్యాచ్ రిఫరీ లేదా ఇతర వ్యక్తితో అనుచిత శారీరక స్పర్శకు దిగడాన్ని ఈ నిబంధన నిషేధిస్తుంది. మైదాన అంపైర్లు అహ్సాన్ రజా, షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్, మూడో అంపైర్ రాడ్ టక్కర్, నాలుగో అంపైర్ ప్రగీత్ రాంబుక్వెల్లా అభియోగాలు మోపారు. జైస్వాల్, ఫెర్నాండో తమ తప్పును అంగీకరించడంతో మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ప్రతిపాదించిన శిక్షను ఇద్దరూ అంగీకరించారు. దీంతో ప్రత్యేక విచారణ అవసరం లేకుండా పోయింది.

## మరోసారి తప్పితే చిక్కులే!

గత 24 నెలల్లో జైస్వాల్, ఫెర్నాండోకు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘనల రికార్డు లేకపోవడంతో దీన్ని తొలి తప్పిదంగా పరిగణించారు. లెవల్–1 ఉల్లంఘనకు అధికారిక హెచ్చరిక నుంచి మ్యాచ్ ఫీజులో గరిష్ఠంగా 50 శాతం వరకు జరిమానాతో పాటు ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లు విధించే అవకాశం ఉంటుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం 24 నెలల వ్యవధిలో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ డీమెరిట్ పాయింట్లు చేరితే అవి సస్పెన్షన్ పాయింట్లుగా మారతాయి. దీంతో మ్యాచ్‌ల నిషేధం ఎదురయ్యే ప్రమాదమూ ఉంటుంది. తాజా ఘటనతో జైస్వాల్, ఫెర్నాండో ఖాతాల్లో ఒక్కో డీమెరిట్ పాయింట్ చేరింది.



# 140 ఏళ్లలో ఇదే తొలిసారి..

## ఓటమిలోనూ చరిత్ర సృష్టించిన షరీఫుల్!



### ఆస్ట్రేలియాపై బంగ్లా పేసర్ సంచలనం

### 15 ఓవర్లలో 48 పరుగులిచ్చి ఏడు వికెట్లు

### అయినా బంగ్లాదేశ్‌కు ఇన్నింగ్స్ ఓటమి

### రెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం

**మాకే:** ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ ఘోర పరాజయం పాలైనా.. ఆ జట్టు స్టార్ పేసర్ షరీఫుల్ ఇస్లాం మాత్రం చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. ఏకంగా 140 ఏళ్లుగా సాధ్యం కాని అరుదైన ఘనతను అందుకుని ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. ఆస్ట్రేలియాపై టెస్టు ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు పడగొట్టిన తొలి ఎడమచేతి పేసర్‌గా షరీఫుల్ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో షరీఫుల్ నిప్పులు చెరిగాడు. 15 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 48 పరుగులిచ్చి ఏడు వికెట్లు పడగొట్టాడు. అతడి ధాటికి ఆసీస్ బ్యాటింగ్ విభాగం తడబడింది. చివరకు ఆస్ట్రేలియా 210 పరుగులకు ఆలౌటైంది. దఆస్ట్రేలియాతో టెస్టులో ఎడమచేతి పేసర్ ఒక ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు పడగొట్టడం 140 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. 1886లో ఇంగ్లండ్‌కు చెందిన డిక్ బార్లో మాంచెస్టర్ టెస్టులో 44 పరుగులిచ్చి ఏడు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఇన్నేళ్లకు షరీఫుల్ ఆ ఘనతను అందుకున్నాడు. ఆస్ట్రేలియాపై టెస్టు ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన రికార్డు మాత్రం ఇంగ్లండ్ దిగ్గజ స్పిన్నర్ జిమ్ లేకర్ పేరిట ఉంది. 1956 మాంచెస్టర్ టెస్టులో ఆయన 53 పరుగులిచ్చి మొత్తం పది వికెట్లను నేలకూల్చి చరిత్ర సృష్టించాడు.

## షరీఫుల్ మెరిసినా.. బంగ్లా కుప్పకూలింది

బౌలింగ్‌లో షరీఫుల్ అద్భుతం చేసినా బంగ్లాదేశ్ బ్యాటర్లు మాత్రం పూర్తిగా చేతులెత్తేశారు. తొలి ఇన్నింగ్స్‌లో 34 ఓవర్లలో 64 పరుగులకే ఆలౌటైన బంగ్లా.. రెండో ఇన్నింగ్స్‌లోనూ 38.3 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి పది వికెట్లు పడగొట్టి బంగ్లా పతనాన్ని శాసించాడు. ఫలితంగా ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి టెస్టులో బంగ్లాదేశ్ సంచలన విజయం సాధించగా.. రెండో టెస్టును ఆసీస్ గెలుచుకోవడంతో రెండు మ్యాచ్‌ల సిరీస్ 1–1తో సవ–ుమైంది.

## ర్యాంకింగ్స్‌లోనూ బంగ్లా కొత్త చరిత్ర

సిరీస్ అనంతరం బంగ్లాదేశ్‌కు మరో అరుదైన ఘనత దక్కింది. తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరుకుంది. 78 రేటింగ్ పాయింట్లతో వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంకలను వెనక్కి నెట్టి ఆరో స్థానంలో నిలిచింది. టెస్టు ర్యాంకింగ్స్‌లో బంగ్లాదేశ్ తొమ్మిదో స్థానం కంటే పైకి రావడం ఇదే తొలిసారి.

# హైదరాబాద్ యువకుడు సోహన్.. సినీ అరంగేట్రానికి సిద్ధం!

## హైదరాబాద్ యువ నటుడు సోహన్ సినీ ప్రయాణంలో ఆసక్తికరమైన మలుపు

సినీ రంగంలోకి అడుగుపెడుతున్న హైదరాబాద్‌కు చెందిన యువ నటుడు సోహన్ కెరీర్‌లో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. నటనపై ఆసక్తితో సినీ రంగంలోకి వచ్చిన సోహన్.. తొలుత క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా వెండితెరకు పరిచయం అవుతున్నాడు. అయితే తొలి సినిమాతోనే తన నటనతో ఆకట్టుకోవడంతో త్వరలోనే హీరోగా మరో అడుగు వేయనున్నాడు.

ప్రముఖ నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్న "రోమంచకం" చిత్రంలో సోహన్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా సమర్పిస్తున్నారు. సినిమాలో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ తదితరులు నటిస్తున్నారు. యాడ్స్‌లో పనిచేసిన అనుభవం ఉన్న సోహన్‌కు ఈ చిత్రం వెండితెరపై తొలి అవకాశంగా నిలవనుంది.

ఇదిలా ఉండగా.. "రోమంచకం"లో సోహన్ నటనను గమనించిన ప్రణయ్ రెడ్డి వంగా అతడి ప్రతిభను మెచ్చుకున్నట్లు తెలుస్తోంది. సోహన్‌పై నమ్మకంతో మరో





సినిమాలో హీరోగా అవకాశం కల్పించేందుకు ఆయన రిఫరెన్స్ చేసినట్లు సమాచారం.

ప్రణయ్ రెడ్డి వంగా రిఫరెన్స్ తో నిస్సా ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో తెరకెక్కనున్న సినిమాలో సోహన్ హీరోగా పరిచయం కానున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం.

ఒకవైపు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తొలి సినిమాతో వెండితెరకు పరిచయం.. మరోవైపు అదే సమయంలో హీరోగా కొత్త ప్రయాణానికి శ్రీకారం.. ఇలా సోహన్ సినీ కెరీర్ ప్రారంభంలోనే వరుస అవకాశాలు అందుకుంటూ ముందుకు సాగుతున్నాడు.

హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు యాడ్స్ నుంచి సినిమాల్లోకి వచ్చి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తొలి అడుగు వేసి.. తన నటనతో మెప్పించి హీరోగా అవకాశం దక్కించుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

చిన్న పాత్రతో మొదలైన ప్రయాణం.. హీరోగా బిగ్ స్క్రీన్‌పై కొత్త అధ్యాయం!

సోహన్ సినీ కెరీర్‌లో ఇది నిజంగానే ఓ ఇంట్రెస్టింగ్ టర్నింగ్ పాయింట్!

# వారణాసిపై మరో సంచలన వార్త

## వివిధ భాషల కోసం 1600 మంది డబ్బింగ్ ఆర్టిస్ట్‌లు

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దాదాపు రూ.1,400 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో, 50కి పైగా అంతర్జాతీయ, ప్రాంతీయ భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇంత భారీ స్థాయిలో సినిమాను వివిధ భాషల్లోకి తీసుకెళ్లే విషయంలో రాజమౌళి ప్రత్యేకమైన విధానాన్ని ఎంచుకున్నారట. ప్రస్తుతం సినిమాల డబ్బింగ్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి టెక్నాలజీలను ఉపయోగించడం పెరుగుతోంది. అయితే 'వారణాసి' విషయంలో మాత్రం రాజమౌళి ఈ విధానానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నటీనటుల గొంతులోని సహజత్వం, భావోద్వేగాలు, డైలాగ్ డెలివరీలోని తీవ్రత ప్రతి భాషలోనూ ప్రేక్షకులకు సరిగ్గా చేరాలంటే స్థానిక ప్రొఫెషనల్ డబ్బింగ్ ఆర్టిస్టులే కీలకమని రాజమౌళి భావిస్తున్నారట. అందుకే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1600 మందికి పైగా డబ్బింగ్ ఆర్టిస్టులను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. ఆయా భాషలకు సంబంధించిన ఉచ్చారణ, స్థానిక యాస, సంస్కృతికి అనుగుణంగా డైలాగ్స్‌ను రికార్డ్ చేయనున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు, ప్రియాంక చోప్రా వంటి ప్రధాన నటుల నటనలోని ఎమోషన్ ఏ భాషలో చూసినా ప్రేక్షకులకు సహజంగా అనిపించేలా ఈ డబ్బింగ్ ప్రక్రియను డిజైన్ చేస్తున్నారట. 50కి పైగా భాషల్లో ఇంత భారీ సంఖ్యలో డబ్బింగ్ ఆర్టిస్టులతో పనిచేయడం భారతీయ సినిమా స్థాయిలో అరుదైన ప్రయత్నంగా మారనుంది. వారణాసి కథాంశం కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. భూమిని ఢీకొట్టేందుకు దూసుకొస్తున్న ఓ భారీ ఉల్క వల్ల ఏర్పడే ప్రమాదం నుంచి వారణాసితో పాటు ప్రపంచాన్ని రక్షించే సాహసోపేతమైన కథతో ఈ సినిమా సాగుతుందని సమాచారం. మహేష్ బాబు ఇందులో 'రుద్ర' అనే పాత్రలో కనిపించనుండగా.. కథలో భాగంగా వివిధ కాలాల మధ్య ప్రయాణించే సాహసికుడిగా ఆయన పాత్ర ఉండబోతుందని టాక్. భారతీయ పురాణాలు, సనాతన సంస్కృతి అంశాలను ఆధునిక గ్లోబల్ అడ్వెంచర్ కథతో కలిపి రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్, ఒడిశా, ఆఫ్రికాలోని కెన్యా తదితర ప్రాంతాల్లో జరిగింది. అంతేకాదు.. అంటార్కిటికాలో షూటింగ్ జరుపుకున్న తొలి భారతీయ చిత్రంగా ఈ సినిమా ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది.






# రాకాలో ఐశ్వర్యలక్ష్మి

## నెగెటివ్ షేడ్ అంటూ ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాకా' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్స్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ సినిమాలో నటి ఐశ్వర్య లక్ష్మి కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా కాకుండా విభిన్నమైన, ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది.



ముఖ్యంగా ఆమె పాత్రలో నెగిటివ్ షేడ్స్ ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే ఆమె పాత్ర ఎలా ఉంటుంది? అల్లు అర్జున్ పాత్రతో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే విషయాలపై చిత్రబృందం ఇంకా ఎలాంటి అధికారిక వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం ముంబైలో ఈ చిత్ర షూటింగ్ జరుగుతుండగా, త్వరలోనే ఐశ్వర్య లక్ష్మి కూడా షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. ఆమె పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో బయటకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా ఒకే సినిమాలో పలువురు ప్రముఖ హీరోయిన్లు భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. అయితే ఈ నటీనటుల పాత్రలపై చిత్రబృందం నుంచి పూర్తి స్థాయి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'రాకా' కథ మాఫియా నేపథ్యంలో సాగుతుందని ప్రచారం జరుగుతోంది. ఓ పవర్‌ఫుల్ డాన్ చుట్టూ తిరిగే ఈ కథలో అల్లు అర్జున్ అత్యంత స్టైలిష్, మాస్ అవతార్‌లో కనిపించనున్నారని టాక్. ముఖ్యంగా అట్లీ సినిమాల ప్రత్యేకతగా నిలిచే భారీ యాక్షన్ ఎపిసోడ్స్ ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా ఉంటాయని తెలుస్తోంది.


Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com